హైదరాబాద్ వార్త

స్కాడాతో క్షణాల్లో తెలిసిపోతుంది

అంతరాయలను అరికట్టేందుకు విద్యుత్‌శాఖ కసరత్తు
ఇప్పటికే 228 సబ్‌స్టేషన్లు స్కాడా అనుసంధానం
మరో 248 సబ్‌స్టేషన్‌లకు కలిపేందుకు సన్నాహాలు

హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త: విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడానికి టిఎస్ఎస్పిడిసిఎల్ యాజమాన్యం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది. విద్యుత్ సరఫరా విధానంలో వచ్చిన అనేక మార్పులను ఉపయోగించి సమస్యలను సత్వరగా పరిష్కరించేందుకు కసరత్తు చేస్తుంది. గ్రేటర్‌లోని పలుప్రాంతాలకే పరిమితమైన స్కాడా (డిస్టిబ్యూషన్ సిస్టం)ను శివార్లకు కూడా అనుసంధానించేందుకు సన్నాహాలు చేస్తుంది. వర్షాలు, గాలి, దుమారంతో ఎక్కడ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినా నిమిషాల వ్యవధిలో అధికారులకు సమాచారం తెలిసేలా ఈసిస్టం పని చేస్తుంది. ఇప్పటికే గ్రేటర్ పరిధిలో 228 సబ్‌స్టేషన్‌లకు అనుసంధానం ఉండగా మరో 248కు అనుసంధానించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటివరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం బ్రేక్‌డౌన్ ఏర్పడితే విద్యుత్ సిబ్బంది లైన్‌వెంట ఎక్కడ సమస్య ఉందో గుర్తించేంత వరకు తిరిగి విద్యుత్ సరఫరా అయ్యేది కాదు. కానీ గ్రేటర్‌లో స్కాడా అనుసంధానం చేసిన తర్వాత సబ్‌స్టేషన్ల పరిధిలోని ఏఫీడర్లలో సమస్య వచ్చినా వెంటనే గుర్తిస్తున్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయినా ,బ్రేక్‌డౌన్ సమస్య తలెత్తినా ,లోవోల్టెజ్ సమస్య వచ్చినా సబ్‌స్టేషన్‌లో నిమిషాలల్లో గుర్తించి వాటికి పరిష్కార మార్గం చూపేలా ఆన్‌లైన్ పర్యవేక్షణను యాజమాన్యం అమలు చేస్తుంది.

ఇప్పటికే 228 సబ్‌స్టేషన్లను అనుసంధానం .. గ్రేటర్ పరిధిలోని 9సర్కిళ్ల పరిధిలో 33కేవీ సబ్‌స్టేషన్లు 476 ఉన్నాయి. వీటిలో ఇప్పటి వరకు 228 విద్యుత్ సబ్‌స్టేషన్లు స్కాడా అనుసంధానం చేశారు. దీంతో సత్వరగా సమస్యను గుర్తించడంతో పాటు త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరణకు లబిస్తుంది. దీంతో మిగిలిన ప్రాంతాల్లోని సబ్‌స్టేషన్లలో అంతరాయాలు గుర్తించడంలో ఇబ్బందులు తలెత్తుతుండటంతో మిగిలిన 248 సబ్‌స్టేషన్లకు స్కాడా అనుసంధానం చేస్తే వినియోగదారులకు మరిన్ని సేవలు అందించేందుకు వీలుంటుందని యాజమాన్యం భావిస్తుంది.

ఇల్లు కట్టేదెలా!

నిర్మాణాలపై ధరాఘాతం
చుక్కల్లో సిమెంట్ ధరలు
20 రోజుల్లో బస్తాకు
రూ.40లు పెరుగుదల

హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త : జనగాం జిల్లాకు చెందిన శంకయ్య అనే టీచర్ ఇటీవలనే ఉద్యోగ పదవీ విరమణ చేశారు. కుమారుల చదువుల కోసం ఇన్నాళ్లూ నగరంలో అద్దె ఇంట్లో కాలం గడిపారు. కనీసం రిటైర్ అయిన తర్వాత సొంతింటి కల నెరవేర్చుకోవాలని అనుకున్నాడు. ఓ బిల్డర్‌ను కలిశాడు. డబుల్ బెడ్‌రూం ఫ్లాట్ ఎంత పడుతుందో తెలుసుకున్నాడు. దీపావళి తర్వాత కొనుగోలు చేయాలని ఒప్పందం చేసుకున్నాడు. ఇటీవల బిల్డర్‌కు ఫోన్ చేసి ఫ్లాట్‌కు డబ్బులు ఇస్తానని చెప్పాడు. మీకు గతంలో చెప్పిన ధరకు ఫ్లాట్ రాదు..అన్నాడు. అదేంటి నెలకిందటనే కదా..మీతో మాట్లాడింది అన్నాడు. ఇప్పుడు సిమెంట్ ధరలు పెరిగాయి. 20 రోజుల వ్యవధిలో సిమెంట్ బస్తపై రూ.35-రూ.40లు పెరిగింది. ఇతర ఖర్చులు కూడా అదే పరిస్థితి ఉంది. అప్పటి ధరకు ఇవ్వలేనని చెప్పేశారు. తప్పనిసరి పరిస్థితుల్లో అదనంగా డబ్బులు చెల్లిస్తానని బిల్డర్‌తో మాట్లాడుకున్నాడు.

ఇది ఒక్క శంకరయ్య టీచర్ పరిస్థితే కాదు..సామాన్యుల నుంచి మధ్యతరగతి కుటుంబాల వరకూ ఎదుర్కొంటున్న సమస్య. ఇల్లు కొనుక్కోవాలన్నా, కట్టుకోవాలన్నా ప్రతి ఒక్కరికి పెరిగిన ధరలు తలాభారంగా మారాయి. ఎన్నడూ లేని విధంగా సిమెంట్ ధరలకు రెక్క లొచ్చాయి. ఇసుక కూడా సక్రమంగా దొరక్కపోవడంతో దానిని కూడా బ్లాక్‌లో కొనాల్సిన దుస్థితి నెలకొంది. కూలీ రేట్లు కూడా పెరిగాయి. వెరశి ప్లాట్, వ్యక్తిగత ఇల్లు కట్టుకునే వారికి భారం పడుతున్నట్లు చెబుతున్నారు. ఇప్పుడిప్పుడే నిర్మాణ రంగం కోలుకుంటున్న తరుణంలో సిమెంట్ ధరలకు రెక్కలొచ్చి ఆకాశాన్నంటుతుండడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. అపార్టుమెంట్లు, వాణిజ్య భవనాలు, వ్యక్తిగత గృహాల నిర్మాణం పెద్ద సంఖ్యలో సాగుతోంది. ముఖ్యంగా నగర శివారు ప్రాంత మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో నిర్మాణ రంగం సాగుతోంది. గత పది హేనేళ్లలో ఎన్నడూ లేని విధంగా స్టీలు ధరలు పెరిగినట్లు వ్యాపారులు, బిల్డర్లు చెబుతున్నారు. అయితే తగ్గిన జిఎస్‌టీతో టన్నుకు రెండువేల చొప్పున స్టీలు ధరలు తగ్గాయి. 64వేలు ఉన్న టన్ను స్టీలు ధర ఇప్పుడు 62వేలకు చేరింది. గత ఏడాది మార్చిలో సిమెంట్ బస్తా రూ.రూ.300కి దొరికేది. ఇప్పుడు రూ.330 నుండి రూ.360కు చేరింది. సిమెంట్ ధరలో హెచ్చుతగ్గులు ఉంటే ఎమ్మార్పీ కూడా తగ్గుతుండేది. అయితే రికార్డు స్థాయిలో ధర పెరుగుతోంది. వివిధ బ్రాండ్ల సిమెంట్ బస్తా ధరల్లో భారీగా తేడాలు కనిపిస్తోందని పలువురు పేర్కొంటున్నారు.అది కూడా గత 20 రోజుల వ్యవధిలో భారీగా ధరలు పెరుగుతుండడంతో సామాన్యులు, చిన్నతరహా బిల్డర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 20 రోజుల క్రితం కెసిపి సిమెంట్ బస్తా ధర రూ.315 ఉండగా నేడు రూ.360కు దొరుకుతోంది. అలాగే రాంకో రూ.320 నుండి రూ.355కు, నాగార్జున రూ.290 నుండి రూ.330కు, ప్రీయ సిమెంట్ బస్తా రూ.290 నుండి రూ.325లకు లభిస్తోంది. ఇంతవరకు ఎప్పుడు ఈ ధరలు మాడలేదని వ్యాపారస్తులు, బిల్డర్లు చెబుతున్నారు. సిమెంట్ ధరలపై ప్రభుత్వం నియంత్రణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా పెంచేస్తున్నట్లు చెబుతున్నారు. దీంతో ఇల్లు కట్టుకునేందుకు వేసుకున్న బడ్జెట్ ప్లాన్‌కు పెరిగిన ధరలు శరాఘాతంగా మారాయి.

భారతదేశ రక్షణరంగానికి అద్వితీయమైన
సేవలందించిన గొప్ప వ్యక్తి సూరి భగవంతం

పూర్వ ఎపి ప్రభుత్వ ఐటి సలహాదారు పద్మశ్రీ డాక్టర్ టి.హనుమాన్‌చౌదరి

సూరి భగవంతం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టి.హనుమాన్‌చౌదరి, ఐఎస్ఆర్.మూర్తి, కళావిఎస్ జనార్దనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: భారతదేశ రక్షణరంగానికి అద్వితీయమైన సేవలందించిన గొప్ప వ్యక్తి సూరి భగవంతం అని ప్రజ్ఞాభారతి అధ్యక్షుడు, పూర్వ ఎపి ప్రభుత్వ ఐటి సలహాదారు పద్మశ్రీ డాక్టర్ టి.హనుమాన్‌చౌదరి అన్నారు. శనివారం సాయంత్రం ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ సూరి భగవంతం మెమోరియల్ ట్రస్ట్, వన్ ఫోకస్‌మిషన్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ సూరిభగవంతం స్మారక ఉపన్యాస కార్యక్రమం సీనియర్ పాత్రికేయులు వల్లీశ్వర్ అధ్యక్షతన గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ఈ సందర్భంగా హనుమాన్ చౌదరి మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాలలో డిఆర్‌డిఏను పటిష్టపరచడంలో సూరిభగవంతం చేసిన కృషికి తార్కాణంగా నిలుస్తుందన్నారు. 1961 జూలైలో కేంద్రప్రభుత్వ సర్వీస్‌లో ప్రవేశించిన ప్రొఫెసర్ భగవంతం రక్షణ మంత్రికి సైంటిఫిక్ అడ్వైయిజర్‌గా నియమితులైనా, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డిఆర్‌డిఏ)కు డైరెక్టర్ జనరల్‌గా కూడా వ్యవహరించారని, భూతలం మీద, సముద్ర జలాలమీద, గాలిలో దేశ పోరాట శక్తులను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బలోపేతం చేయడానికి డిఆర్‌డిఓను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బలోపేతం చేయడానికి ఈ సంస్థను ఒక సమర్థవం తమైన పనిముట్టుగా రూపొందించారన్నారు. ఆధ్యాత్మిక శాస్త్రవేత్త వివిఆర్ మూర్తి, త్యాగరాయగానసభ అధ్యక్షుడు కళావివిఎస్.జనార్దనమూర్తి, వన్ ఫోకస్ మిషన్ టెక్నోక్షేత, మైక్రోసాఫ్ట్ డైరెక్టర్ తిప్పరాజు సురేంద్ర, డాక్టర్ సూరిభగవంతం పాల్గొన్నారు.

రైల్వే కాలనీలో చిల్డ్రన్స్ పార్కును
ప్రారంభించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం

మొక్కకు నీరు పోస్తున్న జీఎం అరుణ్‌కుమార్ జైన్ ఇతర అధికారులు

మెట్టుగూడ, అక్టోబర్ 15 ప్రభాతవార్త: లాలాగూడ రైల్వే కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కును దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ ప్రారంభించారు. చైల్డ్ వెల్‌నెస్‌ను ప్రోత్సహించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వివిద పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు జీఎం బహుమతులను అందజేశారు. అదేవిదంగా శాంతినగర్ రైల్వే కాలనీ జీఎం సందర్శించి మొక్కలను నాటారు. కాలనీలో ఉంటున్న వారితో మాట్లాడి సౌకర్యాలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ కాలనీ వాసులు కూడ పచ్చదనం, పర్యా వరణ పరి రక్షణ కోసం మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో హైదరాబాద్ డివిజనల్ రైల్వే మేనేజర్ శరత్ చంద్ర యాన్‌తో పాటు సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.

లాలాగూడలో అర్బన్ ఫారెస్ట్
(మియావాకి)ని అభివృద్ధి చేసిన దక్షిణ మధ్యరైల్వే

పర్యావరణ పరిరక్షణలో భాగంగా దక్షిణ మధ్యరైల్వే లాలాగూడలోని రైల్వే కాలనీలో అర్బన్ ఫారెస్ట్(మియావాకి)ని అభివృద్ధి చేశారు. 4300 చదరపు మీటర్లలో అర్బన్ ఫారెస్టును అభివృద్ధి పరిచారు. ఇంగా 1100 చదరపు మీర్ల అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు చెప్పారు. మియావాకి అనేది దట్టమైన బహుళ జాతుల మొక్కలలో కూడిన పట్టణ అటవీ ప్రాంతం అని పేర్కొన్నారు. ఈ మేరకు జీఎం అరుణ్‌కుమార్ జైన్ చెట్లను పరిశీలించి సంభందిత అధికారులను అభినందించారు. మొక్కలు నాటేందుకు కృషి చేస్తున్న హైదరాబాద్ డివజన్ బృందాన్ని జీఎం అభినందించారు. మొక్కలను నాటడం ఎంత ముఖ్యమో వాటిని పరిరక్షించడం కూడా అంతే ముఖ్యం అన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

హైదరాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్త: కుటుంబ కలహాలతో వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ రామలక్ష్మణ్‌రాజు, ఎస్సై సురేష్‌కుమార్ కథనం ప్రకారం. తిలక్‌నగర్‌లో రమేష్ కుమారుడు బెండె కిషోర్(31) భార్య భార్గవి తో కలిసి నివాసముంటూ రాపిడో సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. కిషోర్ తరుచు మధ్యం సేవించి ఇంటికి వచ్చి భార్యతో గొడవపడేవాడు. ఇటీవల మధ్యం మత్తులో భార్గవిపై చెయిచేసుకున్నాడు. దీంతో ఆమె ఆవేదనతో పుట్టింటికి వెళ్లింది. ఈ విషయంపై మనస్తాపానికి గురైన కిషోర్ తాను అద్దెకు ఉంటున్న గదిలో ఫ్యాన్ బిగించే కొక్కానికి తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గది లోపలి గడియ పెట్టి ఉండటంతో ఎవరు చూడలేదు. తీవ్ర దుర్గందం రావడంతో ఇంటి యజమాని అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులను బ్రేక్ చేసిచూడగా కుళ్లిపోయిన మృతదేహం వేలాడుతూ కనిపించింది. దీంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. నాలుగు రోజుల క్రితమే కిషోర్ మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్‌కుమార్ పేర్కొన్నారు.

పరువు హత్యను నిరసిస్తూ కొవ్వొత్తులతో నిరసన

తార్నాక, అక్టోబర్ 15 ప్రభాతవార్త: సూర్యాపేటలో ధరవత్ నిఖిల్ నాయక్ పరువు హత్యను నిరసిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. టీఆర్ఎస్వీ గిరిజన విద్యార్థి విభాగం నాయకుడు శ్రీనునాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం,గిరిజన విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఒయూ ఎన్‌సీసీ గేటు వద్ద లిఖిత్ నాయక్ పరువు హత్యను ఖండిస్తూ కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు రవీందర్ నాయక్, కిరణ్ నాయక్, సంతోష్‌నాయక్, లింగయ్య నాయక్, జూనీ తదితరులు పాల్గొన్నారు.

మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న నాట్య ప్రదర్శనలు

ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారం తపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం మాయ డాన్స్ అకాడమీ బృందం ఆధ్వర్యంలో భరత నాట్య ప్రదర్శన నిర్వహించారు.

మున్నూరుకాపు మెరిట్
స్కాలర్‌షిప్‌లకు 31 వరకు గడువు

హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త : మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు ఆధ్వర్యంలో అందిస్తున్న మెరిట్ అవార్డు, స్కాలర్‌షిప్‌ల ధరఖాస్తుల స్వీకరణ గడువు తేదీని ఈనెల 31వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు ట్రస్టు బోర్డు చైర్మన్ ఆకుల వి.పాండురంగారావు తెలిపారు. శనివారం కాచిగూడలోని ట్రస్టు బోర్డు కార్యాలయంలో ప్రొఫెసర్ మ్యాడం వెంకట్‌రావుతో కలిసి ఆయన మాట్లాడుతూ జిల్లాల మున్నూరుకాపుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు దరఖాస్తుల స్వీకరణ తేదీని పొడిగించినట్లు పేర్కొన్నారు. ఎస్ఎస్సీ, ఇంటర్‌లో 90శాతానికి పైగా మార్కులు సాధించిన వారు మెరిట్ అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, తల్లిదండ్రులు లేని పిల్లలు, నిరుపేద విద్యార్థులు స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాచిగూడలోని ట్రస్టు బోర్డు కార్యాలయంలో దరఖాస్తులను ఈనెల 31వ తేదీలోగా అందజేయాలని కోరారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

మునుగోడుకు తరలివెళ్లిన ఉప్పల్ టిఆర్ఎస్ నేతలు

ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త : మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారానికి ఉప్పల్ నియోజకవర్గం నుంచి పలువురు పార్టీ నేతలు తరలివెళ్లారు. ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, వెంకటేశ్వరరెడ్డి, గరిక సుధాకర్, డా.బి.వి.చారి, వేముల సంతోష్‌రెడ్డి, నర్సింగ్‌రావు, ఎం.కె.బద్రుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజలందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త : ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా వెంగళరావునగర్ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కమీషనర్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆహార కమీషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈవేడుకల్లో పౌరసరఫరాల కమిషనర్ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కమీషనర్ దివ్యాదేవరాజన్, జాతీయ పౌష్టికాహారసంస్థ శాస్త్ర వేత్త డాక్టర్ లక్ష్మయ్య తెలంగాణ రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ తిరుమల రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా పౌరసరఫరాల శాఖ కమీషనర్ అనీల్‌కుమార్ మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం 2013 విశిష్టతను వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పౌరసరఫరా ద్వారా చాలామంది ప్రజలకు లబ్ది చేకూరుతుందన్నారు. ప్రజలందరు ప్రభుత్వ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలన్నారు. అనంతరం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కమిషనర్ దివ్యాదేవరాజన్ మాట్లాడుతూ కోవిడ్ కాలంలో అంగన్‌వాడిలు ఇంటింటికి వెళ్ళి లబ్దిదారులకు పౌష్టికాహారం అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు. చివరి సర్వేలో ఆరోగ్య శాఖ సిబ్బంది అంగన్ వాడిలు కలిసి ఇంటింటి సర్వేలు చేయడం అబినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ పథకంలో భాగంగా ఇస్తున్న పౌష్టికాహారానికి అదనంగా గుడ్లు, పాలు, ఇవ్వడం సంతోషకరమైన విషయమని అన్నారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న గర్భినీ స్త్రీలకు పౌష్టికాహార కిట్లను అందజేయనున్నామన్నారు. తెలంగాణలో ఏఒక్కరు కూడా పోషకలోపం భారీన పడకుండా చూసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆనంద్, గోవర్ధన్‌రెడ్డి, శారద, భారతి, తదితరులు పాల్గొన్నారు.

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయంలో ప్రపంచ ఆహార దినోత్సవంలో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమిషనర్ అనీల్ కుమార్

తండ్రి, కొడుకుల హత్య కేసు దర్యాప్తు ముమ్మరం

ఆస్తి వివాదాలతోనే హత్య : అదుపులో నలుగురు నిందితులు

ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త : ఉప్పల్‌లో తండ్రి, కొడుకుల హత్య కేసు విచారణను పోలీసులు ముమ్మరం చేశారు. ఉప్పల్ హనుమ సాయికాలనీకి చెందిన జి.నరసింహాశర్మ, అతని కుమారుడు శ్రీనివాస్‌లను కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో ఇప్పటికే 15 ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి విచారణ చేస్తున్నాయి. ఇప్పటి వరకు సుమారు 30 మందిని విచారించిన పోలీసులు నలుగురు అనుమానితులను అదుపు లోకి తీసుకున్నట్లు సమాచారం. నిందితులు వారం రోజు లుగా అదే ప్రాంతంలో రెక్కీ నిర్వహించి పథకం ప్రకారం హత్య చేసి పరారైనట్లు పోలీసులు పేర్కొంటున్నారు. మృతుల ఇంటికి సమీపంలోనే నిందితులు బస చేసి హత్య చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. పూజ పేరుతో ఇంట్లోకి ప్రవేశించి ఎన్.నరసింహాశర్మతోపాటు, శ్రీనివాస్‌లను కత్తులు, గొడ్డలితో హత్య చేసి పరారైన విషయం తెలిసిందే. హంతకులు సుమారు 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉండవచ్చని, నిందితులు హత్య జరిగిన ప్రాంతంలో తిరిగిన సిసి కెమెరా దృశ్యాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సిసి పుటేజ్‌ల ఆధారంగా పోలీసులు ఇప్పటికే నిందితుల చిత్రాలు తీసి అన్ని స్టేషన్లకు పంపించి నట్లు సమాచారం. అయితే మృతుడు ఎన్.నరసింహాశర్మ, అతని బందువులకు శంషాబాద్ సమీపంలోని నందిగామలో సుమారు ఆరు ఎకరాల స్థలం ఉందని, దీని విషయంలో గొడవలు ఉన్నట్లు చెబుతున్నారు. దీంతోపాటు ఉప్పల్ నల్ల చెరువు కట్ట కింద ఒక ఎకరా 18 గుంటల స్థలం, హెచ్ఎండిఏ లేఅవుట్‌లో 30 గుంటల స్థలం ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. నందిగామలో ఉన్న స్థలాన్ని గతంలోనే తన సోదరుడు శేషయ్యకు ఇవ్వగా, మిగిలిన స్థలంలో కూడా వాటాలు కావాలని కోర్టులో కేసులు వేసినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే శేషయ్య కుమారుడితో పాటు, నరసింహాశర్మ సోదరి శోభ కుమారుడిని పోలీసులు అదుపు లోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఆస్తుల వివాదాల కారణంగానే హత్య జరిగి ఉండవచ్చని, మరో రెండు రోజుల్లో పూర్తి విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు పేర్కొంటున్నా రు. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి నరసిం హాశర్మ, శ్రీనివాస్‌ల అంత్యక్రియలు కాచిగూడ శ్మశానవాటిక లో నిర్వహించారు.

జూపార్కులో పులులు కనువిందు.. సందర్శకుల ఆనందం

చార్మినార్,అక్టోబరు 15 ప్రభాతవార్త : నెహ్రూ జూలాజికల్ పార్కులో ఉన్న పులులు సందర్శకులను ఎంతగానో కనువిందు చేస్తున్నాయి. జూపార్కును తిలకించటానికి వచ్చే సందర్శకులు ఎంతో ఉత్సాహంతో జూపార్కులోని ఎన్‌క్లోజర్‌లో ఉన్న తెల్ల పులులు,రాయల్ బెంగాలీ పులులను తిలకిస్తుంటారు.హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో నెహ్రూ జూలాజికల్ పార్కు ఉంది. జూ పార్కులో ప్రస్తుతం 21 పులులు ఉన్నాయి. వీటిలో తెల్ల పులులు 12,రాయల్ బెంగాలీ పులులు 9 ఉన్నాయి. కాగా తెల్ల పులులలో 8 మగ,4 ఆడ,9 రాయల బెంగాలీ పులులలో ఆరు మగ,మూడు ఆడ పులులు కలవు. జూపార్కులోని ఎన్‌క్లోజర్‌లో 16 పులులు ఉండగా, సఫారీ పార్కులో 5 పులులు ఉన్నాయి. కాగా ప్రతీ రోజు సందర్శకులతో జూపార్కు కళకళలాడుతుంటుంది.జూపార్కును చూడటానికి వచ్చే పర్యాటకులు పులులను చూసి ఎంతో ఆనందానికి లోనవుతుంటారు.

జూపార్కులోని పులుల ఆహార పట్టిక.. జూపార్కులో ఉన్న తెల్ల పులులు,రాయల్ బెంగాల్ టైగర్లకు ప్రతీ రోజు ఉదయం 9.30 గంటలకు ఆర లీటర్ పాలు,రెండు పచ్చి గుడ్లు,కేజీన్నర చికెన్ ఆహారంగా అందిస్తారు. కాగా సాయంత్రం నాలుగు గంటలకు ఎనిమిది కేజీల మాంసాన్ని ఆహారంగా తినిపిస్తారు. ప్రతీ శుక్రవారం పులులకు

రాయల్ బెంగాలీ టైగర్

ఎటువంటి ఆహారాన్ని ఇవ్వరు.ప్రతీ రోజు వెటర్నరీ వైద్యులు పులులు వద్దకు వచ్చి ఉత్సాహంగా ఉన్నాయా లేదా పరిశీలిస్తుంటారు. ఒక వేళ అనారోగ్యంగా కనిపిస్తే వైద్యులు అవసరమైన మందులు నీటిలో కలిపి అందిస్తారు. వైద్యులు ప్రతీమాడు నెలలకు ఒక సారి పులులకు తప్పకుండ వ్యాకిసనేషన్ ఇస్తారు.ప్రతీ ఆడ పులి రెండు నుంచి ఆరు పిల్లలకు జన్మనిస్తుంది.సాధారణంగా ఆడ పులులు గర్భం ధరించిన నూట ఐదు రోజులలో పిల్లలకు జన్మనిస్తుంటా యి. పుట్టిన పులి పిల్లలు ఏడు నుంచి పద కొండు రోజులలో కళ్లు తెరుస్తాయని జూ పార్కు అధికారులు వెల్లడించారు.

జూపార్కులోని తెల్ల పులులు

పులులను దత్తత తీసుకున్న ఎస్‌బిఐ.. నగరంలోని నెహ్రూ జూలాజికల్ పార్కులో ఉన్న 21 పులులలో 15 పులులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ (ఎస్‌బిఐ) సంవత్సరం పాటు దత్తతకు తీసుకుంది. పులులకు సంవత్సరానికి ఆహారం కోసం 15 లక్షల రూపాయలను ఎస్‌బిఐ జూపార్కు అధికారులకు అందించింది. తెలంగాణలోని నల్లమల్ల అడవులలో ఉన్న అమ్రాబాద్, అదిలాబాద్ లోని కవ్వాల్‌లో పులుల సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి.

ఎన్టీఆర్ గ్రౌండ్‌లో వెంకటేశ్వర వైభోత్సవాల్లో చివరి రోజు స్వామివారికి పుష్పలంకరణ

ఆర్టీసీలో ఉద్యోగ అవకాశాలు

కంటోన్మెంట్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : డిగ్రీ పూర్తి చేసి టీఎస్ ఆర్టీసీలో పనిచేయడానికి ఆసక్తిగల నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ సి.హెచ్.వెంకన్న తెలిపారు. శనివారం జెబిఎస్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టీఎస్ ఆర్టీసీలో 150 నాన్ ఇంజనీరింగ్ ఉద్యోగ భర్తీ, అప్రెంటిస్ నియా మకాల కోరకు బిఎస్సీ, బికాం, బిఏ, బీఎస్ఏ చదివిన పట్ట భద్రులు ఈ నెల 22లోపల టీఎస్ ఆర్టీసి వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సికింద్రాబాద్ రీజినల్ పరిధిలో 18 మంది నాన్ ఇంజ నీరింగ్, అప్రెంటిస్ పోస్టులు ఖాళీ ఉన్నాయని ఆ యన తెలిపారు. మేడ్చెల్, హైదరాబాద్, రంగారె డ్డి, సంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

తెలంగాణలో రాహుల్ భారత్ జోడోను స్వాగతించాలి
- టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : రాహుల్ చేపట్టిన భారత్ జోడో యాత్రను యువత స్వాగతించాలని తెలంగాణ పిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపాలిటీలో మైనారిటీ నాయకుడు షకీల్ దయాని ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్ జోడో యాత్ర క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు శనివారం బహుమతుల ప్రదానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అమరేందర్‌రెడ్డి విజేతలకు ట్రోఫీలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాహుల్ భారత్ జోడో యాత్రకు మద్దతుగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం హర్షణీయమని అన్నారు. అయితే తెలంగాణలో రాహుల్ భారత్ జోడో యాత్రను విజయవంతం చేయడానికి యువత పెద్ద ఎత్తున కదిలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి నిజాముద్దీన్, జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ హమీద్ బామ్, పార్టీ నాయకులు శ్యామ్‌రావు ముదిరాజ్, వంగేటి మధుసూదన్‌రెడ్డి, అరవింద్, అబ్దుల్ బారి, ఖాద్రి, అష్టల్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న యెల్మేటి అమరేందర్‌రెడ్డి

నిధులు ఎన్ని వెచ్చిస్తున్నారన్నది ముఖ్యం కాదు సమస్యలు పరిష్కారమే లక్ష్యం : మంత్రి తలసాని

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : నిధులు ఎన్ని వెచ్చిస్తున్నారన్నది ముఖ్యం కాదని, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయ మని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ జెక్ కాలనీలో పర్యటించారు. ప్రతి ఆదివారం ఎర్రగడ్డ సంత నిర్వహణలో భాగంగా జెక్ కాలనీలో కూడా ఇష్టానుసారంగా దుకాణాలు ఏర్పాటు చేయడం వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు మంత్రికి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జెక్ కాలనీ ప్రజల సమస్యలను అన్ని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సనత్‌నగర్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మీబాల్‌రెడ్డి, జెక్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్య శంకర్‌రెడ్డి, సెక్రటరీ మల్లు ప్రసాద్, డిఆర్ఓ నిర్మాలా, బాలానగర్ డిసిపి సందీప్, వాటర్‌వర్క్స్ డిఓపి కృష్ణ, ఏసిపి గంగారావ్, ట్రాఫిక్ సిఐ నరహరి, సనత్‌నగర్ సిఐ ముత్తు యాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

27న నారాయణగూడలో సదర్

అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : దీపావళి పండుగను పురస్కరించుకుని ఈనెల 27వ తేదిన నారాయణగూడలో ప్రధాన సదర్ ఊరేగింపు కొనసాగుతుందని గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు, యాదవ్ సంఘం ప్రతినిధులు వుశ్కెల. పాండుయాదవ్, యాదవ్‌సంఘం చైర్మన్ చిట్ట బోయిన నందకిషోర్‌యాదవ్‌లు తెలిపారు. జంట నగరాలలో సదర్ నిర్వహించే నిర్వాహకులను, యాదవ్ పెద్దలతో కలిసి, జాంబాగ్ యాదవ్ సంఘం భవనంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. 25వ తేదిన సూర్యగ్రహణం ఉన్నందున, ఎక్కడ ఎలాంటి సదర్లు ఉండవన్నారు. 26 న సైదాబాద్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కార్వాన్, లాల్‌దర్వాజ, ఆసిఫ్‌నగర్, బజార్‌ఘాట్, పురానాపూల్, గొల్లకిడికి తదితర ప్రాంతాలల్లో సదర్లు జరుపుకోవచ్చునన్నారు. 27న నారాయణగూడలో ప్రధాన సదర్ జరుపుకుని, ఐక్యతను చాటుకుందామని యాదవులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధప్రాంతాలనుంచి వచ్చిన యాదవులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వి.పాండుయాదవ్

జాతీయస్థాయి చెస్‌టోర్నిలో అమయ అగర్వాల్ ఉత్తమప్రతిభ
- ఎంపిఎల్ చెస్ ఛాంపియన్ షిప్‌లో 2వస్థానం

హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త : మెదడుకు పదునుపెట్టి, ఎత్తుకు పైఎత్తులతో చెస్‌లో అతి తక్కువ సమయంలోనే జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తుంది. ఆమయ అగర్వాల్ గుజరాత్..అహమ్మదాబాద్‌లో జరిగిన 35వ ఎంపిఎల్ ఇండియన్ నేషనల్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో అండర్ -8విభాగంలో ఎనిమిదవ స్థానం తెలంగాణ తరపున రెండవ స్థానాన్ని, అవార్డు, నగదు బహుమతి పొందింది. అమయ పొందిన అవార్డు వివరాలను శనివారం ఏకాగ్ర చెస్ అకాడమీ కోచ్ సందీప్‌నాయుడు జూబ్లీహిల్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరించారు. బంజారాహిల్స్‌కు చెందిన అమయ ఏకాగ్రా చెస్ అకాడమీలో కొద్దినెలలక్రితమే శిక్షణ తీసుకుందన్నారు. తక్కువ సమయంలో ఎన్నో ఛాంపియన్‌షిప్స్‌ను సాధించి జాతీయ స్థాయి వెళ్ళిం దన్నారు. అహ్మదాబాద్‌లో చూపిన ప్రతిభకు అండర్-8 ఏషియన్, అండర్ -8వరల్డ్ క్యాడెట్‌కు అర్హత సాధించిందని తెలిపారు. ఎంతో ఏకాగ్ర తగా ఆటను ఆడే అమయ హేమాహేమీలతో రాణించిన తీరు అకట్టుకుం దన్నారు. అమయ అతిత్వరలో చాంపియన్ అవుతుందని సందీప్‌నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

కోచ్ సందీప్‌నాయుడుతో అమయ అగర్వాల్

రాజకీయ జన్మనిచ్చినపార్టీకి బూర ద్రోహం చేశారు
టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి వెంకటేశ్‌గౌడ్

హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త : ఒకదాక్టర్‌గా ఉన్న బూరనర్స య్యగౌడ్‌ను భువనగిరి పార్లమెంట్ టికెట్‌ఇచ్చి ఎంపిని చేస్తే ఉప ఎన్నికల సమయంలో పార్టీమారి ద్రోహం చేశారని బిసి సంఘాల జేఏసీ చైర్మన్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగం టి వెంకటేష్‌గౌడ్ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బూరనర్స య్యగౌడ్ బిసిలను ప్రత్యేకించి గౌడ్‌లను అడ్డంపెట్టు కుని పదవులు పొందారన్నారు. ముఖ్యంగా బిరిరి జర్వేషన్ల వ్యతిరేక పార్టీ అయిన బిజెపిలో చేరి రాజకీయ జన్మనిచ్చిన టిఆర్ఎస్‌ను మోసం చేయ డం సమంజసం కాదని మునుగోడు నియోజక వర్గంలోని బిసిలు, గౌడ్‌లు బూర మాటను విశ్వసిం చరని పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్‌గౌడ్

శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో 23 నుంచి 27 వరకు దీపావళి మహోత్సవాలు

చార్మినార్, అక్టోబరు 15, ప్రభాతవార్త : చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు ఐదు రోజుల పాటు దీపావళి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు మందిరం ట్రస్టీ శశికళ వెల్లడించారు. శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో గత నలభై సంవత్సరాలు నుంచి ప్రతీ సంవత్సరం దీపావళి సందర్భంగా మందిరాన్ని పలు రకాల పూలతో అలంకరించి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీపావళి మహోత్సవాలను జరుపుతున్నారు. ఈ ఏడాది అక్టోబరు 23న దంతేరస్ పూజ, 24న శుబ్ దీపావళి పూజ,అదే రోజు రాత్రి 7 గంటలు నుంచి తెల్లవారు జామున 3 గంటలు వరకు అమ్మ వారి ఖజానా పంపిణీ కార్యక్రమాలు ఉంటాయని ఆమె తెలిపారు. 25వ తేదీన సూర్య గ్రహణం సందర్భంగా తెల్లవారు జామున 3 నుంచి రాత్రి 9 గంటలు వరకు మందిరాన్ని మూసివేసి ఉంచనున్నామని ఆమె తెలియజేశారు. 25వ తేదీ రాత్రి 9 గంటలకు మందిరాన్ని తెరవనున్నామని. 26వ తేదీన గోవర్దన్ పూజ, 27న భాయి దోజ్ తదితర కార్యక్రమాలు జరుగుతాయని శశికళ తెలిపారు. ఈ దీపావళి మహోత్సవాలలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి,రాష్ట్ర గవర్నర్ డాక్టర్.తమిళి సై సౌందర్ రాజన్,నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, ప్రముఖులు పాల్గొంటున్నారని శశికళ వెల్లడించారు.

ప్రభుత్వ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయి

అడ్డగుట్ట, అక్టోబర్ 15, ప్రభాతవార్త : పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకా లుదేశంలోనే ఆదర్శంగా నిలిచాయని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. శనివారం తుకారాంగేట్‌లో నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ గుర్తింపు కార్డులను లింగాని చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, సత్తయ్య గౌడ్, మనోహర్, పొన్నాల రాజు, మహ్మద్, నరి న్గ్, అయోధ్య, అమర్,ప్రవీణ్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కార్డులను అందజేస్తున్న లింగాని ప్రసన్న

గంగపుత్ర సంఘానికి ప్రభుత్వం మూడెకరాల స్థలం అప్పగించాలి
- సంఘం అధ్యక్షుడు దేశబోయిన రఘు

కమిటీ సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న దేశబోయిన రఘు

సికింద్రాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘంను మరింత బలోపేతం చేయడం కోసం సంఘం నేతలు మరింతగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది దేశబోయిన రఘు అన్నారు. తాను రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత శనివారం పూర్తిస్థాయి రాష్ట్ర కమిటీని నియమించారు. వారిచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు, ప్రాంతాలకు సమతూకం పాటిస్తూ కమిటీని నియమించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో తనకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినందుకు సంఘం నేతలను కృతజ్ఞతలు తెలిపారు. మరికొన్ని రోజులలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కమిటీలను నియమించనున్నట్లు తెలిపారు. జిల్లాల వారీగా కూడా సంఘాన్ని మరింత పటిష్టం చేయడంతో పాటు అభివృద్ధికి శక్తివంచన లేకుండా ప్రయత్నించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన మూడు ఎకరాల స్థలంతో పాటు రూ. 3కోట్లు వెంటనే అప్పగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కైరంకొండ యాదగిరి, హనుమంతరావు, పాతకాల సత్యనారాయణ, కొలిపాక రాంచందర్, పాకరవి, ప్రసాద్‌లు పాల్గొన్నారు.

సనాతన ధర్మం ఆచరించాలి-డాక్టర్ చిక్కాదేవదాస్

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త : దేశ సంస్కృతి, సంప్రదాయాలను, ధర్మాలను ప్రచారంలో చేయడంలో భాగంగా విదేశీ, స్వదేశీ పరిత్యనులు చేస్తున్నట్లు ఆధ్యాత్మికవేత్త, ఓంకార్ సత్సంగం వ్యవస్థాపక అధ్యక్షుడు, రాజయోగి డాక్టర్ చిక్కా దేవదాస్ అన్నారు. నేపాల్ సత్సంగ్ సభ్యుల ఆహ్వానం మేరకు 12 రోజులు ఆధ్యాత్మిక పర్యటనను ముగించుకుని నగరానికి వచ్చిన సందర్భంగా శనివారం బాగ్‌లింగంపల్లిలో చిక్కా దేవదాస్ విలేకరులతో మాట్లాడారు. ముక్తినాథ్‌లో ప్రణవానంద మహారాజ్, శివచైతన్యమహారాజ్, నేపాల్ పశుపతినాథ్‌లో అనేకమంది సాధువుల దివ్య ఆశీస్సులు తీసుకోవడం జరిగిందన్నారు. లుంబిని, ముక్తినాథ్, పశుపతినా థ్, మనోకాయన, నేపాల్ పుణ్య నదులలో స్నానాలు ఆచరించి సనాతన ధర్మం ఆచరించాలన్నారు. యోగ, సత్సంగం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు.

తెలుగు చలనచిత్రానికి జాతీయ అవార్డు రావడం వర్ణనీయం
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : తెలుగు చలన చిత్రాలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం ఎంతో సంతోషించదగిన విషయమని తెలంగాణ రాష్ట్ర సినిమా టోగ్రఫీ, పశు సంవర్ధక, పాడిపరిశ్రమల శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం వెస్ట్‌మారేడ్‌పల్లిలోని తన నివాసంలో జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రంగా ఎంపికైన భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డ్‌ను అందుకున్న కలర్‌ఫోటో మూవి చిత్ర దర్శకులు సందీప్ రాజ్ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తనకు లభించిన అవార్డును, ప్రశంసాపత్రాన్ని మంత్రికి చూపించారు. ఈ సందర్భంగా మంత్రి సందీప్‌రాజ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గతనెల 30వ తేదీన ఢిల్లీలో జరిగిన 68వ జాతీయ ఫిలిం అవార్డ్ వేడుకల్లో కలర్ ఫోటో తెలుగు మూవి జాతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికైందని డైరెక్టర్ సందీప్ రాజ్ మంత్రికి వివరించారు. ఈ కార్యాక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర యువజన నాయకుడు నవీన్ యాదవ్, రాహుల్ యాదవ్, ప్రదీప్, వంశీరెడ్డి, గంగాధర్‌లు పాల్గొన్నారు.

సందీప్‌రాజ్‌ను అభినందిస్తున్న మంత్రి తలసాని

ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు రివార్డులు

నార్సింగి, అక్టోబర్ 15, ప్రభాతవార్త : చైన్ స్నాచింగ్ కేసును ఛేదించడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నార్సింగి పోలీసులకు శనివారం సైబరాబాద్ పోలీసు కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర రివార్డులు అందించి, అభినందించారు. మనకు అప్పగించిన బాధ్యతను అంకిత భావంతో చేస్తే సానుకూలమైన ఫలితం తప్పకుండా లభిస్తుందని సీ.పీ స్టీఫెన్ రవీంద్ర పేర్కొన్నారు. నిబద్ధత, నిజాయితీలతో పని చేసే వారికి అవార్డులు, రివార్డులు ఇచ్చినట్లే నిర్లక్ష్యం, అలసత్వం వహించే వారి పట్ల కఠినంగా కూడా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఏ బాధ్యత అప్పగించినా అంకిత భావంతో చేసే అలవాటును పెంచుకోవాలని సూచించారు. పోలీసులున్నది మనకోసమే అన్న భావన ప్రజలలో మరింత పెంచుకోవాలన్నారు. ఇటీవల నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని తిరుమలహిల్స్ వద్ద ఓ మహిళ మెడలోని బంగారు గొలుసును తెంచుకెళ్లిన నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకొని, గొలుసును రికవరీ చేసిన పోలీసులకు మంచి గుర్తింపు లభించింది. నార్సింగి ఇన్‌స్పెక్టర్ శివకుమార్, డిఐ బాల్‌రాజ్, డిఎస్ఐ అశోక్ వర్మ, హెడ్ కానిస్టేబుల్ బద్రినాథ్ తదితరులకు సీపీ స్టీఫెన్ రవీంద్ర రివార్డులు అందజేశారు.

రివార్డులు ఇస్తున్న కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

పేదలకు సంక్షేమ పథకాలను మంజూరు చేయాలి

సరూర్‌నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : నగర శివార్లని రంగారెడ్డి జిల్లా పరిధిలో నివసిస్తున్న పేదలకు ప్రభుత్వం తరపున సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ బొద్రమోని సుజాత మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేసిన అరు హైన వారికి దళిత బంధు అమలు చేయాలనీ అదే విధంగా బిసి, ఎంబిసి, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా పేదలకు రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పురుషోత్తం, ఎఐడిఎఫ్ఐ జిల్లా కన్వీనర్ రావుల ఝాన్సీ మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఐడికార్డును అందిస్తున్న అనుపమ

ఐడికార్డులు, బెల్టుల వితరణ

హయత్‌నగర్, అక్టోబరు 15, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద, మధ్య తరగతి విద్యార్థుల సౌకర్యార్థం సదుపాయాలు కల్పించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ గంట అనుపమ లక్ష్మారెడ్డి అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు హరిజనవాడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 500 మంది విద్యార్థులకు ఆమె గుర్తింపు కార్డులు, బెల్టులను అందించారు. ఈ సందర్భంగా జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు రాంచంద్రా రెడ్డి మాట్లాడుతూ దాతలు అందించే సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు లతాశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొల్యూషన్ వాటర్ పనుల పరిశీలన

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : పొల్యూషన్ వాటర్ పనులను అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి శనివారం స్థానికులతో కలిసి పరిశీలించారు. ఎస్సార్‌నగర్ వెంకటేశ్వర టెంపుల్ లైన్‌లో బస్తీ వాసులు ఎన్నో రోజుల నుంచి పనిచేయని బోర్ గురించి, పొల్యూషన్ వాటర్ గురించి మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన శేషుకుమారి సంబంధిత అధికారులతో మాట్లాడి పొల్యూషన్ వాటర్ సప్లైని బాగు చేయించే పనిని చేపట్టారు. అలాగే అతి తొందరలో బోరు ట్యాంకు కూడా పెట్టిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూతురు నరసింహా, యాదగిరిగౌడ్, ప్రభుగౌడ్, కె.రవి, బస్తీలోని స్థానికులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న శేషుకుమారి

పార్టీలోకి చేరుతున్న గుజరాతీలు

బిఆర్ఎస్‌లో చేరికలు

అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన పలువురు బిఆర్ఎస్‌పార్టీలో చేరినట్లు హైదరాబాద్ మార్కెటింగ్ కమిటి డైరెక్టర్ పి.మాణిక్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్, ఎంపిరంజిత్‌రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటి డైరెక్టర్ మానిక్‌రావు నేతృత్వంలో గుజరాతిలు తెలంగాణ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ముగ్దులై బిఆర్ఎస్‌లో చేరి పార్టీ కండువాను వేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తరహాలో బంగారు భారత్‌ను కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ అద్భుతాలు సృష్టిస్తుం దన్నారు.

ఎంజిబిఎస్ నుంచి ఫలక్‌నుమా మెట్రో కారిడార్-2 పనులు ప్రారంభించాలి

బేగంబజార్, అక్టోబర్ 15, ప్రభాతవార్త : ఎంజిబిఎస్ నుండి ఫలక్‌నుమా వరకు మెట్రో కారిడార్-2అలైన్‌మెంట్ పనులు వెంటనే ప్రారంభించాలని సుల్తాన్‌బజార్ ట్రేడర్స్ అసోసియేషన్ చైర్మన్ గోవింద్‌రాథి, అధ్యక్షులు వి.కిషన్‌యాదవ్‌లు హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి.ఎన్.వివిఎస్‌రెడ్డిని కోరారు. వారు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీవిఎస్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విషయ మై పలు మార్లు మెట్రోరైల్ అధికారులకు దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. పాతబస్తీవాసులు, షాపుల నిర్వాహకులు మెట్రోరైల్ కారిడార్2 అలైన్‌మెంట్ పనులు ఎప్పుడు చేపడుతారోనని నిరీక్షిస్తున్నట్లు ఎన్వీఎస్‌రెడ్డికి వివరించారు. పాతబస్తీలో మజ్లీస్ పార్టీ ఇష్టారాజ్యం కొనసాగు తుందన్నారు. గతంలో మజ్లీస్‌పార్టీ వత్తిడికి తలొగ్గి టిఆర్ఎస్ ప్రభుత్వం కారిడార్ పనులను పెండింగ్‌లో పెట్టిందన్నారు. ఇప్పటికైనా మెట్రోరైల్ అధికారులు స్పందించి వెంటనే కారిడార్ 2 అలైన్‌మెంట్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు.


వినతిపత్రం ఇస్తున్న వి.కిషన్‌యాదవ్, గోవింద్‌రాథిలు

అబ్దుల్ కలామ్ ఆశయాలు ప్రపంచానికే ఆదర్శం

నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

నివాళులర్పిస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్ : అణువైజ్ఞానిక రంగాన్ని, క్షిపణుల పరిజ్ఞానాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మాజీ రాష్ట్ర పతి అబ్దుల్ కలాం సేవలు మరువలేనివని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రేమ్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్, రామారావ్, శ్రీకాంత్, బట్టు శంకర్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో : భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేసిన సేవలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, ముప్పిడి మధుకర్, ప్రవీణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

చిక్కడపల్లి : 'బహుభాషా కవిసమ్మేళనం', 'డాక్టర్ అబ్దుల్ కలామ్ స్మారక అవార్డుల' ప్రదానోత్సవ నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి, కవి రఘుశ్రీ ఆధ్వర్యంలో శనివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా అఖిలభారత భారత భాషాసాహిత్య సమ్మేళన్ తెలుగురాష్ట్రాలు అధ్యక్షుడు, 'సరస్వతీ సమ్మాన్' ఆచార్య కడారి సత్యమూర్తి హాజరై ఈ పురస్కారాలను ప్రముఖ హిందీ రచయిత, కవి, సినీనటులు, దర్శకులు సుభాష్‌సింగ్, ప్రముఖ రచయిత, ఆధ్యాత్మికవేత్త, గజల్ కవి, గాయకుడు కొరుప్రోలు మాధవరావులకు అందించారు. 'నేటినిజం' పత్రిక ఎడిటర్ బైస దేవదాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, ప్రముఖ రచయిత,కవి డాక్టర్ అంబల్ల జనార్దన్, మానస ఆర్ట్ థియేటర్స్ పూర్వ అధ్యక్షుడు గండె సోమశంకర్, నిర్వాహక సంస్థ అధ్యక్షుడు బి.రామచందర్‌రావు, ఉపాధ్యక్షురాలు డాక్టర్ లలితవాణి తదితరులు పాల్గొన్నారు. 'బహుభాషా కవిసమ్మేళనం' జరిగింది.

పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

ప్రజా వాగ్గేయకారుడు సుద్దాల హనుమంతు
- ప్రజానటులు ఆర్.నారాయణమూర్తి
- అందేశ్రీకి సుద్దాల హనుమంతు-జానకమ్మ జాతీయ పురస్కార ప్రదానం

ప్రదానం చేస్తున్న ప్రజానటులు ఆర్.నారాయణమూర్తి, ఉస్మానియా వర్సిటీ వీసీ డాక్టర్ డి.రవీందర్, సుద్దాల అశోక్‌తేజ తదితరులు

చిక్కడపల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త : కులోన్మాద, మతోన్మాద, రాజ్యోన్మాద శక్తులను దిక్కరించడానికి, ప్రజలను మేల్కొలపడానికి, ప్రజా వాగ్గేయకారుడు సుద్దాల హనుమంతు చేసిన కృషి నేటికి ప్ర

దివ్యాంగులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : నవీన్ మిట్టల్

సికింద్రాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో దివ్యాంగులను సన్మానిస్తున్న కమిషనర్ నవీన్ మిట్టల్

కంటోన్మెంట్, అక్టోబర్ 15 ప్రభాతవార్త: ప్రార్థించే చేతుల కన్న, సహాయం చేసే వారు ముందుకు వస్తే దివ్యాంగులు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తెలంగాణ రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం అంతర్జాతీయ వైట్ కెన్ డేను పురస్కరించుకొని శనివారం సికింద్రాబాద్ మారేడ్‌పల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అంధులు, దివ్యాంగులకు నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దృష్టి కోల్పోయిన అంధులు విద్యాపరంగా అభివృద్ధి చెంది ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ ఐఏఎస్ చదివి మంచి మేధా శక్తితో జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. వికలాంగులు, అంధులు విద్యాపరంగా అభివృద్ధి చెందాలన్నారు. ఆత్మ విశ్వాసంతో ప్రతి ఒక్కరు వారిని ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర డిజెబుల్ బోర్డు సభ్యుడు ఎం.గంగారామ్, సాంకేతిక విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ పుల్లయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ నర్సయ్య, ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య గౌడ్, వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న నగర డిప్యూటీ మేయర్



శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్న నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, అక్టోబర్ 15 ప్రభాతవార్త: ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న శ్రీవేంకటేశ్వర స్వామి వైభోత్సవం సందర్భంగా నగర డిప్యూటీ మేయర్ శ్రీలతశోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలత శోభన్‌రెడ్డి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైశం శ్రీవేంకటేశ్వర స్వామి వైభోత్సవం నగరంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషం అన్నారు. స్వామి కృపవల్ల ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు.

తార్నాకలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

మాజీ రాష్ట్ర పతి డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలతశోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్‌రెడ్డి కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశఖ్యాతిని ప్రపంచానికి చాటిన శాస్త్రవేత్త కలాం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అబ్దుల్ కలామ్ ఆశయాలు ప్రపంచానికే అదర్శం

సైఫాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త: మాజీ రాష్ట్రపతి, భారత రత్న, స్వరీయ డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ ఆశయాలు ప్రపంచానికి అదర్శమని రాష్ట్ర సాంఘిక సంక్షమ శాఖ మంత్రి కోప్పుల ఈశ్వర్ చెప్పారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన కలామ్ ప్రపంచంలో సాంకేతికంగా భారతదేశాన్ని 5వ స్థానంలో నిలబెట్టిన గోప్ప మహానీయుడని కొనియాడారు. లీడ్ ఇండియా ఫాండేషన్ ఆధ్వర్యంలో శనివారం రవీంద్రభారతిలో జరిగిన కలామ్ 91వ జయంతి సభలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రపతి భవన్‌లో 300 గదులు ఉన్నప్పటికి వాటి టచ్ చేయకుండా నిరంతరం విద్యార్థులతోనే ఆయన గడిపేవారని తెలిపారు. కలామ్ మేధాశక్తి భారతదేశానికి గోప్ప పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చాయని, ఆయన్నీ ఆదర్శంగా తీసుకుని నేటి విద్యార్థులు ఎదగాలని సూచించారు. కలామ్ ఆశయాలపై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న లీడ్ ఇండియా కార్యక్రమాలు చాలా బాగున్నాయని వీటిపై సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వ సహకారం అందించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డా.కె.వి.రమణాచారి ప్రసంగిస్తూ దేశంలో అత్యున్నతమైన అవార్డు భారత రత్న పొందిన మదర్ థెరిస్సా, అబ్దుల్ కలామ్, ఎం.ఎస్.సుబ్బలక్ష్మి దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధనలు చేయాలని సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి అబ్దుల్ కలామ్‌ను స్ఫూర్తిగా తీసుకుని దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ సభలో పలువురు ప్రముఖులు పాల్గొని కలామ్ సేవలను కొనియాడారు.

పార్కు స్థలాన్ని కాపాడి అభివృద్ధి చేయాలి

ఇన్‌ఛార్జి కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

నిజాంపేట్, అక్టోబర్15 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ కాకతీయ కాలనీ లే అవుట్‌లోని పార్కు స్థలాన్ని కాపాడి అభివృద్ధి చేయాలని శనివారం బిజెపి నాయకులు మున్సిపల కార్పొరేషన్ ఇన్ ఛార్జి కమిషనర్ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని కాకతీయ కాలనీ సర్వేనెంబర్ 70,76,97,98,99,101, 102,103, 104,105,106లలోని 12.22 ఎకరాల స్థలంలో కాలనీ లేఅవుట్ ఉంది. ఈ స్థలంలోని 3.25గుంటల భూమిని రోడ్లు, పబ్లిక్ ఏరియా కోసం కేటాయించడం జరిగిందని, ఈ కాలనీలో రెండు పార్కులు ఉన్నాయని అందులో ఒక పార్కును కార్పొరేషన్ అధికారులు అభివృద్ధి చేశారన్నారు. రెండవ పార్కు కోసం కేటాయించిన దాదాపు 2వేల పైచిలుకు గజాల స్థలాన్ని అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కార్పొరేషన్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇదే అదునుగా భావించిన స్థానిక నాయకులు కొంత మంది పార్కు స్థలాన్ని కబ్జా చేయడానికి డాక్యుమెంట్లు సృష్టించి స్థలాన్ని చదును చేసి ఆక్రమించుకోవడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు. ఈ ఆక్రమణను అడ్డుకొని పార్కు స్థలాన్ని కాపాడి త్వరగా అభివృద్ధి పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు ఆకుల సతీష్, చంద్రమౌళి, భిక్షపతియాదవ్, ఈశ్వర్‌రెడ్డి, కుమార్‌గౌడ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

బోరబండలో సమస్యలు పరిష్కారించాలని వినతి

బోరబండ సమస్యలపై డిఎమ్‌సి రమేష్‌కి వినతిపత్రం అందజేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గౌతమ్‌రావు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 15, ప్రభాత వార్త : బోరబండ ప్రాంతంలో నెలకొన్న సమస్యల ను పరిష్కరించాలంటూ డివిజన్‌కు చెందిన బిజేపినాయకులు శనివారం సర్కిల్ 19వార్డు కార్యాలయంలో డిఎమ్‌సి రమేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బోరబండ ప్రాంతంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయి ఇళ్ళల్లోకి నీరుచేరి ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారని వారందరికి ప్రభుత్వం తరపున తగినవిధంగా సహాయం అందించాలని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజేపి అధ్యక్షులు గౌతమ్‌రావు అన్నారు. అదేవిధంగా వర్షానికి దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తు చేయించాలని వరదనీటితో నష్టపోయినవారికి నిత్యావసరసరుకులు నష్టపరిహారంగా అందివ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజేపి నాయకులు ప్రేమ్‌కుమార్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజేపి అధికార ప్రతినిధి కొలన్ సత్యనారాయణ, కుంబాల గంగరాజు, డివిజన్ బిజేపి అధ్యక్షులు కొత్త వెంకటేష్, వెంగళరావునగర్ డివిజన్ బిజేపి అధ్యక్షులు నందికాశీ విజయ్‌కుమార్, శరణ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజ్‌కుమార్, సంజీవ, శ్రీనివాస్‌గౌడ్, దినేష్‌కుమార్, విజయ్, కృష్ణముదిరాజ్, జ్ఞానేశ్వర్, నాగేష్, రూప, స్వప్న, కల, ప్రమీల, మహేష్, జబ్బార్, రవి, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

పాతబస్తీ దారుషిఫాలో సందల్ ఊరేగింపు

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ బిజెపి అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ తదితరులు

చార్మినార్, అక్టోబరు 15 ప్రభాతవార్త : హాజ్రత్ మహ్మద్ ముస్తాఫా,ఆరవ ఇమామ్ జాఫర్-ఇ- సాధిక్ జయంతి సందర్భంగా పాతబస్తీ దారుషిఫా ప్రాంతంలో నిర్వహించిన సందల్ ఊరేగింపును మాజీ బిజెపి అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ జెండా ఊపి ప్రారంభించారు. దారుషిఫా నుంచి ప్రారంభమైన సందల్ ఊరేగింపు పాతబస్తీ లోని పంజేషా వరకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో హుస్సేనీ యేత్ ఫెడరేషన్ అధ్యక్షులు సయ్యద్ అలీ హుస్సేన్ జైదీ,మౌలానా క్రమాన్ హైదర్, అధ్యక్షులు గ్రోహ -ఇ- జాఫరీ,(ఆగా అబ్బాసీ) తవ్వీర్ ఆగా,సయ్యద్ రఫత్ మూస్వీ,అబ్బాస్ అలీ,సలీంతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమంలో కార్పొరేటర్ పన్నాల

నాచారం. అక్టోబర్ 15 ప్రభాతవార్త: మాజీ రాష్ట్ర పతి డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమాన్ని మాల్లాపూర్‌లోని వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పన్నాల దేవేందర్‌రెడ్డి అబ్దుల్ కలాం చిత్రపటాలని పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత క్షిపణి రంగాన్ని బలోపేతం చేసి మిసైల్ మ్యాన్‌గా పేరుపొందిన కలాం స్ఫూర్తిదాత అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తాండ వాసుదేవ్ గౌడ్, ఎండి అల్తాఫ్, మల్లేష్, పద్మారెడ్డి, వై. మల్లేష్, నరేందర్, కర్నె మల్లేష్, నర్సింగ్ రావు, శ్రీనివాస్, రఘు, మునీర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

టీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశమైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్, అక్టోబర్15 ప్రభాతవార్త: మునుగోడు నియోజకవర్గం టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ప్రజలను అభ్యర్థించారు. శనివారం మునుగోడు కొయ్యల గూడెం గ్రామ వార్డు ఇంఛార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంట హత్య కేసు బాధితులకు పరామర్శ

ఉప్పల్, అక్టోబరు 15 ప్రభాతవార్త : ఉప్పల్ భానుమసాయి నగర్‌కాలనీలో హత్యకు గురైన బాధిత కుటుంబ సభ్యులను శనివారం మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి పలువురు పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు. శుక్రవారం ఉదయం ఎన్.నరసింహశర్మ, శ్రీనివాస్‌లను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. అయితే విషయం తెలిసిన వెంటనే మాజీ కార్పొరేటర్ ఎం.పరమేశ్వర్‌రెడ్డి, బజారు జగన్‌గౌడ్, పి.లక్ష్మణ్ తదితరులు బాధితుల ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

సీట్లు అమ్ముకుంటున్న కాలేజీ యాజమాన్యంపై చర్యలు చేపట్టాలి

ఆందోళన చేస్తున్న ఒయూ విద్యార్థి సంఘం నాయకులు

ధర్నాచౌక్, అక్టోబర్ 15, ప్రభాతవార్త: నిబంధనలకు విరుద్ధంగా సీట్లు అమ్ముకుంటున్న ఓ కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఒయూ విద్యార్థి సంఘం నాయకులు పాలడుగు శ్రీనివాస్, సోమగాని కిరణ్‌కుమార్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లో శ్రీనిధి కార్యాలయం అంటూ విద్యార్థుల తల్లితండ్రులను తప్పు దోవ పట్టిస్తున్నారంటూ ఒక భవనం వద్ద వారు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యామండలి గత నెల 26న 'బీ' కేటగిరీ నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ, ఘటకేశ్వర్‌లోని ఓ ఇంజనీరింగ్ కాలేజి పేద, మధ్యతరగతి విద్యార్థులకు దరఖాస్తు ఫారాలు అందకుండా చేస్తూ తప్పుడు అడ్రస్‌తో, తప్పుడు సమాచారంతో విద్యార్థులను, విద్యార్థుల తల్లితండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అనేక మంది విద్యార్థులు కాలేజీలో చదవాలనే ఆశతో గత మూడు రోజుల నుండి వారు చెప్పిన అడ్రస్‌లలో తిరుగుతూ ఉన్నప్పటికీ, వారిని తప్పు దారి పట్టిస్తూ మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లు అమ్ముకుంటున్నారని మండిపడ్డారు. పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన మెరిట్ విద్యార్థులను చీట్ చేస్తున్న కాలేజీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అర్హులైన మెరిట్ విద్యా ర్థులకు సీట్లు ఇవ్వకుండా అక్రమమార్గంలో సీట్లు అమ్ముకుంటున్న ఇటువంటి కాలేజీలపై తెలంగాణ ఉన్నత విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి కాలేజీల గుర్తింపు రద్దు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నిజ్జన రమేష్, మోహన్ పొడుపుగంటి, విజయ్‌భిక్షపతిగౌడ్ మరియు విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి అబ్దుల్ కలాం

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

అబ్దుల్ కలాంకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ధర్నాచౌక్, అక్టోబర్ 15, ప్రభాతవార్త: మాజీ రాష్ట్రపతి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఆదర్శమూర్తులని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ కొనియాడారు. శనివారం అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా భోలక్‌పూర్ డివిజన్‌లో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ భావి భారత నిర్మాతలు విద్యార్థులే అని పిలుపునిచ్చిన అబ్దుల్ కలాం విద్యార్థులలో స్ఫూర్తిని రగిలించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు ముఠా జైసింహ, టీఆర్ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షులు వై.శ్రీనివాస్, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, ఎయిర్‌టెల్‌రాజు, శివముదరాజ్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

దుండిగల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త: విద్యుత్ లైన్ల మరమ్మత్తులు, బదలాయింపులో భాగంగా 33/11కెవి బహదూర్‌పల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సరేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.11కేవీ లక్ష్మీనగర్ ఫీడర్, 11కేవీ ఐడీఏ ఫీడర్‌ల పరిధిలో ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. ఈ మేరకు లక్ష్మీనగర్, విశ్వకర్మకాలనీ, సూరారం గ్రామం, విశ్వకర్మ కాలనీ ఇండస్ట్రీస్, ఇండస్ట్రియల్ ఏరియా2 సూరారం, జ్యోతిమిల్క్ ఇండస్ట్రీ తదితర ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని, సమస్యను గుర్తించి వినియోగదారులు తమతో సహకరించాల్సిందిగా ఏఈ కోరారు.

'చినుకులు చేరని చోటు' ఆవిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మామిడి, యండుమూరి, అజాద్

సైఫాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త: ప్రముఖ రచయిత కిరణ్‌కుమార్ రచించిన 'చినుకులు చేరని చోటు' అనే పుస్తకాన్ని, ఇయిర్ హుక్ అనే యాప్‌ను తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, ప్రముఖ రచయితలు యండుమూరి వీరేంద్రనాథ్, చంద్రశేఖర్ అజాద్ శనివారం సాయంత్రం రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చినుకులు చేరని చోటు పుస్తకాన్ని అందరూ చదవాల్సిన అవసరం ఉందన్నారు. రచయిత కిరణ్‌కుమార్ జీవితానికి సంబంధించిన అనేక విషయాలను తన రచనల ద్వారా ఈ పుస్తకంలో పొందుపరచడం జరిగిందన్నారు. మనిషి యాంత్రిక జీవితంలో పడి పుస్తకాలను చదువుకోలేకపోతున్నారని అలాంటి వారికి ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బస్, రైళ్ళు ఇతర వాహనాల్లో ప్రయాణిస్తున్న వారు ఏవరైన ఈ యాప్‌ను చెవిలో పెట్టుకుని పుస్తకాల్లో ఉన్న సారంశాలను వినవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో యాప్ డైరెక్టర్ సాయిచక్రవర్తి, అనుషా చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించండి

మంత్రి హరీష్‌రావుతో తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్స్ అసోసియేషన్ సభ్యులు

జీడిమెట్ల, అక్టోబర్ 15 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పరిధిలోని తెలంగాణ కమ్యూనిటీ పారా మెడిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో తెలంగాణ రాష్ట్రంలోని ఆర్. ఎం.పి, పి.ఎం.పి, గ్రామీణవైద్యుల సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలని తెలంగాణ సీఎం కేసీఆర్‌కు విన్నవించారు. కరోనా మహమ్మారి విజృంభించిన తరుణంలో తమ వంతు సహాయంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, అదే విధంగా ఇప్పుడు కూడా ప్రజలకు సేవ చేయడా నికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసే కార్యక్రమాల్లో తమకు మార్గదర్శకాలు ఇచ్చినట్లయితే రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులందరం ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, తాము ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు.

ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన వ్యక్తి అరెస్టు

సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 15 ప్రభాతవార్త : ఓ యువకుడు ప్రేమ పేరుతో యువతిని మోసం చేసిన సంఘటన సంజీవరెడ్డి నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్‌పెక్టర్ సైదులు తెలిపిన వివరాలను తెలియజేశారు. సంజీవరెడ్డినగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కనుమూరు గ్రామానికి చెందిన కందికొండ రవికుమార్ (29) సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ మధురానగర్‌లో నివాసం ఉంటున్నాడు. సొంత గ్రామంలోనే 4 నెలల క్రితమే మైనర్ బాలికను ప్రేమ పేరుతో లోబర్చుకుని మోసం చేశాడు. స్థానిక పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి దేహశుద్ధి చేశారు. అనంతరం బాలిక తల్లిదండ్రులు బాలికను హైదరాబాద్‌లోని బంధువుల ఇంటికి పంపి చదివిస్తున్నారు. ఈ క్రమంలో రవికుమార్ మళ్లీ ఆమెకి తెలుసుకుని బాలిక స్కూల్ నుండి వస్తుండగా మధురానగర్ లోని ఖాళీగా ఉన్న గదిలోకి తీసు కెళ్ళి అత్యాచారం చేసినట్లు మైనర్ బాలిక సంబంధించిన వారు ఎస్సార్‌నగర్‌లో ఫిర్యాదు చేయగా ఇన్‌స్పెక్టర్ సైదులు, సబ్‌ఇన్స్‌పెక్టర్ సందీప్ కుమార్ విచారణ జరిపి ఫోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు సోషల్ మీడియాపై అవగాహన సదస్సు

అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న జిల్లా చైల్డ్.ఉమెన్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్ రాజరెడ్డి

జీడిమెట్ల, అక్టోబర్ 15 ప్రభాతవార్త: పాఠశాల విద్యార్థులు సోషల్ మీడియా వాడకుండా పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చైల్డ్, ఉమెన్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్ ఎ.ఎం.రాజరెడ్డి అన్నారు. సుభాష్‌నగర్ డివిజన్ పరిధి ఎస్.ఆర్ నాయక్‌నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బాలానగర్ స్మైల్ టీం వారు చైల్డ్ సేఫ్టీపై అవగాహన, సోషల్ రెస్పాన్సి బిలిటీ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజరెడ్డి మాట్లాడుతూ సమాజంలో పిల్లలపై జరుగుతున్న మోసాలు, అఘాయిత్యాలపై విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం జీడిమెట్ల సెక్టార్ ఎస్సై గౌతమ్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ సోషల్ మీడియాలో ఆకౌంట్లు లేకుండా చూసుకోవాలని, లైకుల కోసం ఫోటోలు, వ్యక్తిగత సమాచారం పోస్టు చేయవద్దని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆపదలో ఉన్నా భయపడకుండా 100కు డయల్ చేసి తమను తాము రక్షించుకోవాలన్నారు. చదువుకునే పిల్లలు ఖచ్చితంగా పాఠశాలలకు వెళ్ళాలి. చదువుకునే వయసున్న పిల్లలు ఎక్కడా పనులు చేయకుండా ఖచ్చితంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో చదువుకోవాలని బాలానగర్ స్మైల్‌టీం ఎస్ఐ వీరబ్రహ్మం అన్నారు. ప్రభుత్వ హస్టళ్ళలో చదువుకునేందుకు ప్రభుత్వం విద్యార్థులకు వెసలుబాటు కల్పించిందని, తల్లిదండ్రులు నిశ్చింతగా పిల్లలను పాఠశాలకు పంపాలన్నారు. ఈ సందర్భంగా టీవీఆర్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టీవీఆర్, సత్యవాణి, అక్షర, శాంతినికేతన్, రావూస్ పాఠశాలల విద్యార్థులతో పాటు సిడబ్ల్యూసి మెంబర్ రామ్మోహన్‌రావు, అడ్వకేట్ ఎం.అర్చన, సైకాలజిస్ట్ నాగజయశ్రీ, ఎహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, స్మైల్‌టీం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాగ్దానాలను నెరవేర్చడంలో
ప్రభుత్వం ముందుంటుంది

సుల్తాన్ నగర్‌లో సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎపుడు ముందుంటుందని ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్ అన్నారు. శనివారం సుల్తాన్‌నగర్‌లో రూ.40.10లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసిరోడ్డునిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ షాహిన్‌బేగంతో కలిసి శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్‌లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కోట్లాదిరూపాయలతో నిదులు కేటాయించి పనులు చేప్పడడం జరిగిందన్నారు. పెండింగ్‌లోఉన్న పనులను కూడా త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు డి.సంజీవ, ఘంటా మల్లేష్, ఎమ్డి సర్దార్, రూపేస్, మాజీ కార్పోరేటర్ మహ్మద్ షరీఫ్, పాల్గొన్నారు.

పద్మపఠన, దేశభక్తి గీతాలాపన

చిక్కడపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త: చిమ్మపూడి ఫౌండేషన్ సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో పద్యపఠన, దేశభక్తి గీతాలను నిర్వహించారు. ఫౌండేషన్ కేంద్ర సంచాలకులు పివి.భైరవన్ శర్మ, సంగారెడ్డి జిల్లా ఫౌండేషన్ కన్వీనర్ జి.రమేశ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ పోటీలలో పాల్గొన్న వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన వారిక

అయ్యప్పగుడి నిర్మాణానికి విరాళం

-గురుబ్రహ్మ సతీష్ నాయర్ ఆధ్వర్యంలో పూజలు

గురుస్వామి సతీష్ నాయర్‌కు విరాళం అందజేస్తున్న ఎంపిటిసి

నందిగామ అక్టోబర్15,ప్రభాతవార్త :

నందిగామ మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయం నిర్మాణ పనులకు పలువురు నందిగామ,కొత్తూరు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు,నాయకులు భక్తులు తమ వంతు సహాయంగా విరాళాలు అందజేస్తూ దైవ భక్తిని చాటుకుంటున్నారు.శనివారం గురుబ్రహ్మ శ్రీశ్రీశ్రీ సతీష్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొడిచర్ల ఎంపిటిసి సభ్యుడు రవిందర్ రెడ్డి రూ.51 వేలు విరాళం అందజేశారు.నందిగామకు చెందిన బంట్రపు జంగయ్య గౌడ్ రూ.25వేలు,కోడిచర్ల దశరథ్ చారి రూ.21వేలు, సుభాస్‌పూర్ అర్చన లక్ష్మణ్ రూ.2116,కొడిచర్ల బాలకిష్ణారెడ్డి రూ.2300,కొడిచర్ల జంగయ్య యాదవ్ రూ.11000లు ఆలయ కమిటీకి అందజేశారు.ఆలయంలో అన్నదానం నవంబర్ 16 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అయ్యప్ప సన్నిదానంలో మాలలు అమ్మడం కోసం రూ.55వేలకు నర్సప్పగూడ కావలి మల్లేష్ ,కోబ్బరి కాయలు అమ్మెందుకు వాచ్‌మెన్ కృష్ణయలు కాంట్రాక్టు దక్కించుకున్నారు.వీరి ఒప్పందం ఎడాది వరకు కోనసాగుతుందన్నారు.అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సమావేశంలో ఆలయ కమిటీ కార్యదర్శి బి.సుదర్శన్ గౌడ్,కోశాధికారి ఎ.శ్రీకాంత్ గౌడ్, సభ్యులు బి.లక్ష్మయ్య యాదవ్, హరిజీవన్,బి.కృష్ణ, నెప్రూ బాబు,తదితరులు పాల్గొన్నారు.

జుంటుపల్లిలో ఇంటింటికీ మినరల్ వాటర్

మినరల్ వాటర్ పంపిణీ చేస్తున్న శుభప్రద్ పటేల్ యువసేన సభ్యులు

యాలాల అక్టోబరు 15,ప్రభాతవార్త :

యాలాల మండలం జుంటుపల్లి గ్రామంలో రాష్ట్ర బిసి సంక్షేమ కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ యువసేన ఆధ్వర్యంలో శనివారం సేవా కార్యక్రమాలు చేపట్టారు.యువసేన సభ్యులు గ్రామంలో ప్రజలకు శుద్దమైన మినరల్ వాటర్‌ను గ్రామంలో పంపిణీ చేశారు.యువసేన సభ్యులు భాను విజయ్, హరీష్, వెంకట్,శాంతప్ప తదితరులు సర్పంచు వెంకటరెడ్డిఓ కలిసి ఇంటింటికీ మినరల్ వాటర్‌ను పంపిణీ చేశారు.వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా గ్రామ ప్రజలు అనారోగ్యం భారిన పడకుండా శుద్దమైన మంచినీటిని పంపిణీ చేశారు.అపరిశుభ్ర నీటిని తాగడం వల్లే ప్రజలు అనారోగ్యం పాలవుతారని, శుద్దమైనమంచినీటిని అందించాలనే ఉద్దేశ్యంతో శుభప్రద్ పటేల్ యువసేన ఇంటింటికీ తిరిగి వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటిని అందిస్తున్నామన్నారు.గ్రామస్తులందరూమంచినీటిని సద్వినియోగం చేసుకోవడం సంతోషకరమన్నారు.మున్ముందు యువసేన ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వారు తెలిపారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

హకీంపేట్ ఇందిరమ్మ కాలనీకి చెందిన జరీనాకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేసిన తూంకుంట మున్సిపల్ చైర్మన్

శామీర్‌పేట, అక్టోబరు 15,ప్రభాతవార్త

హకీంపేట్ ఇందిరమ్మ కాలనీ (9వ వార్డు)కి చెందిన బాధితురాలు జరీనాకు సిఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక సహాయం మంజూరు కావటంతో ఆ చెక్కును తూంకుంట మున్సిపల్ చైర్మన్ కారంగుల రాజేశ్వర్‌రావు ఆమెకు అందజేశారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ 9వవార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన జరీనాకు ఆరోగ్యపరీక్షలు,వైద్య సేవలు పొందటానికి సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం 60వేల రూపాయలు మంజూరు అయినట్లు చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సిఎంరిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం మంజూరు అయినందున సద్వినియోగం చేసుకోవాలని ఆయన జరీనాకు సూచించారు. పేదలను ఆదుకోవటానికి సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆరోగ్యసేవల కోసం ఆర్థిక సహాయం మంజూరు చేయటం సంతోషకరమన్నారు.

భారీ వర్షాంలోను ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

కొత్తూర్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :

మునుగోడు ఉన ఎన్నికల ప్రచారంలో భాగంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మర్రిగూడ మండలంలోని ఖుదబక్ష్ పల్లి గ్రామంలో భారీ వర్షానికి సైతం లెక్కచేయకుండా కొత్తూర్ మున్సిపాల్ టీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం విస్తృత స్థాయిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఓటర్ లిస్టును పరిశీలించి ఓటర్ల మెజార్టీ కోరకు స్థానిక టీఆర్ఎస్ పార్టీ నాయకులకు పలు సూచనలు తెలియజేశారు. టీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి టీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ టీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో బంగారు బాటలో ప్రయాణిస్తుందన్నారు. మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ప్రతి ఒక్కరు అభివృద్ధి గుర్తించి టీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా వైస్‌చైర్మెన్ ఈట గణేష్, కొత్తూర్ మండలం ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్, వైస్ చైర్మెన్ డోలీ రవి, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, తిమ్మాపూర్ ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఏనుగు జనార్దన్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

మునుగోడు నియోజకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

దొడ్డి దారి రాజకీయాలు వద్దు

-భయభ్రాంతులకు గురి చేయడం సరికాదు
-కాంగ్రెస్ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటాం
-నియోజకవర్గ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్

పార్టీలోకి ఆహ్వానిస్తున్న వీర్లపల్లి శంకర్

జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 15,(ప్రభాతవార్త):

ప్రజా శ్రేయస్సు కోరే వారు దొడ్డి దారి రాజకీయాలు చేయకుండ నేరుగ వస్తారని కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జీ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఎల్కగూడ గ్రామానికి చెందిన కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేసి పార్టీలోకి చేర్చుకున్నట్లు తెలుసుకున్న శంకర్ వారికి అండగా ఉన్నామని ధైర్యం చెప్పేందుకు గ్రామానికి వచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్ లో చేరిన వారికి మళ్లి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. వారితో పాటు మరి కొంత మంది పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. రాజకీయ నాయకులు పార్టీలు మారడం సహజమని, పార్టీలు మారే వారు వారు పూర్తి స్వేచ్ఛతో రావాలే తప్ప బలవంతం చేయవద్దని ఆయన పెర్కొన్నారు. పార్టీ అధికారంలో ఉందని గ్రామీణ ప్రాంత నాయకులను బెదిరింపులకు గురి చేసి పార్టీలో చేర్చుకోవడం సరికాదని తెలిపారు. పార్టీలో చేరికలపై ఉన్న శ్రద్ద గ్రామాల అభివృద్ధిపై పెట్టాలని ఆయన తెలిపారు. ఎల్కగూడ గ్రామంలో టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి చూపించాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తే చూస్తు ఊరుకోమని ఆయన పెర్కొన్నారు. నిజాయితిగా పార్టీలో చేరితే ఎవ్వరినైన చేర్చుకోవచ్చని ఆయన అన్నారు. ప్రజా స్వామ్యాన్ని అవ్యవస్థపాలు చేయవద్దని ఆయన తెలిపారు. 2014కంటె ముందు నీ పరిస్థితి ఎంటని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. గతంలో గుంజల్‌పహాడ్ గ్రామం నుంచి ఎక్క వ్యక్తి పార్టీ మారితే 500మంది పార్టీ మారినట్లు ప్రచారం చేసుకున్నారని తెలిపారు. అదే గ్రామంలో మరుసటి రోజు మీ పార్టీ నుంచి వచ్చిన వలసలు మరిచి పోయారని ఆయన అన్నారు. చేతనైతే గ్రామాలను అభివృద్ధి పరచండి లేదంటే చప్పుడు చేయకుండ ఉండడండి అని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు తమ అండ ఉంటుందని ఆయన పెర్కొన్నారు. రాహుల్ గాంధి చేపట్టిన భారత్ జోడో యాత్రకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రం పల్లి రాజు, కృష్ణారెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకట నర్సింహారెడ్డి, నాయకులు చంద్రశేఖర్, అంజనేయులు, వేణుగోపాల్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ సేవలు చిరస్మరణీయం

శామీర్‌పేటలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన నాయకులు ఎండి.అఫ్జల్‌ఖాన్, వంగ వెంకట్‌రెడ్డి, పలువురు నాయకులు

శామీర్‌పేట, అక్టోబరు 15, ప్రభాతవార్త

మాజీ రాష్ట్రపతి,భారతరత్న ఎపిజె అబ్దుల్‌కలామ్ సేవలు చిరస్మరణీయమని కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. శనివారం మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలామ్ 91వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయనతో పాటు పలువురు నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ఎండి అఫ్జల్‌ఖాన్ మాట్లాడుతూ దేశానికి అందించిన సేవలు మహోన్నతమన్నారు. ప్రతి ఒక్కరు ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. దేశసేవల కోసం నిరంతరం కృషి చేసిన మహానీయులు అబ్దుల్‌కలామ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, కెసిఆర్‌సేవాదళం మండల అధ్యక్షులు ఎండి నిసార్‌అహ్మద్‌ఖాన్, నాయకులు అంజనేయులు,శ్రీకాంత్,శివగౌడ్,కృష్ణ, ఫారూఖ్,అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

కుంగ్ ఫూ మాస్టర్‌లకు శిక్షణ

అస్సాం నుంచి వచ్చిన కింగ్ శూ దాస్‌తో మాస్టర్లు

జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 15, (ప్రభాతవార్త):

మహాబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శనివారం కుంగ్ ఫూ మాస్టర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మాస్టర్ రమేష్ తెలిపారు. అస్సాం రాష్ట్రానికి చెందిన కింగ్ శూ దాస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ ఇచ్చినట్లు ఆయన పెర్కొన్నారు. కిక్స్, పంచులు, బేసిక్ సెల్ఫుడిఫెన్స్‌లు చూపించి అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫూ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : ఎస్సై

పోలీస్‌స్టేషన్ ఆవరణలో వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్సై రవిగౌడ్

కొడంగల్,అక్టోబర్ 15ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్సై రవిగౌడ్ అన్నారు.జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం స్థానిక వినాయక్ చౌరస్తా కూడలిలో నాకాబంధితో ముమ్మరంగా వాహనాలను తనిఖీలు చేపట్టారు.రోడ్డు మార్గాన వచ్చేపోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేశారు.నంబర్ ప్లేట్ లేని వాహనాలతో పాటు దృవ పత్రాలు లేని పలు 30 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్టేషన్‌కు తరలించారు.అనంతరం వాహన యజమానులకు ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వాహనాలు నడిపే వారు విధిగా డ్రైవింగ్ లైసన్స్‌లు కలిగి ఉండాలని,అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసుల నమోదుతో కఠిన చర్యలు తప్పవన్నారు.వాటితో పాటు వాహనాలకు సంభందించిన అన్ని దృవపత్రాలు కలిగి ఉండాలని సూచించారు.ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పకుండా హెల్మెట్ ధరించి సుంక్షితంగా ప్రయాణ చేయాలని సూచించారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఉన్నారు.

జీవనోపాధి భద్రత కల్పించాలని ఉప తహసీల్దార్‌కు వినతి



డీప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న టీవీవీయూ సభ్యులు

కొందుర్గు, అక్టోంబర్ 15, (ప్రభాతవార్త) :

ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యవసాయ కూలీలకు ఆహార భద్రత కోసం జీవనోపాధికి భద్రత కల్పించాలని శనివారం నాడు తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభుదాసు ఆధ్వర్యంలో స్థానిక ఉప తహసీల్దార్ నాన్యనాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. 16వ తేదిన ప్రపంచమంతా జరుపుకుంటున్న ఆహార దినోత్సవం మా యూనియన్ ఆకలి రోజుగా పాటిస్తున్నామని తెలిపారు. పేద ప్రజల ఇండ్లల్లో రేషన్‌బియ్యం తప్ప నిత్యవసర వస్తువుల ధరలు పెరగడంతో కొనలేని పరిస్థితి అని, వంట గ్యాస్ ధర పెరిగిందని వెంటనే ధరలను తగ్గించాలని కోరుతూ కేంద్ర కార్మిక శాఖ మంత్రి భూపేంద్రయాదవ్ పేరా రాసిన వినతి పత్రాన్ని డీప్యూటీ తహసీల్దార్‌కు అందజేశారు. అంతకుముందు కొందుర్గులో జీపు యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీవీవీయూ అధ్యక్షులు మల్లేపాగ శ్రీనివాస్, నాయకులు నర్సింలు, వెంకటయ్య, చెన్నయ్య, వెంకటేశ్వరమ్మ, స్వాతి, మునేష్ తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు మహాసభలకు తరలిన ప్రతినిధులు

తలకొండపల్లి అక్టోబర్15,ప్రభాతవార్త :

సిఐటియు 3వ మహాసభలు రంగారెడ్డి జిల్లాలోని కొత్తూరు మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.శనివారం మహాసభలకు తలకొండపల్లి మండల నుంచి ప్రతినిధులు వివిధ రంగాల మండల బాధ్యుల తరలివెళ్లారు. వీరిలో సిఐటియు మండల కన్వీనర్ గుమ్మడి కురమయ్య,కో కన్వీనర్ ఎం.రవణీల,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బేగరి యాదమ్మ,మండల కమిటీ సభ్యులు కంఠం కృష్ణయ్య,మీసాల యాదయ్య,బండగళ్ల రవి,తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే

-ఏబివిపి శంషాబాద్ కన్వినర్ శ్రీకాంత్‌కు ఘనంగా సన్మానం

మొయినాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :

కోవిడ్ సమయంలో తలసేమియా పెషేంట్లకు రక్త మార్పిడి కోసం రక్తదాన కార్యక్రమాలను నిర్వహించిన ఏబివిపి శంషాబాద్ కన్వినర్ శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు. శనివారం మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏబివిపి శంషాబాద్ విభాగ్ కన్వినర్ షాపూరం శ్రీకాంత్ యొక్క సేవా కార్యాక్రమాలను గుర్తించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు, కరోనా సమయంలో అదేవిధంగా ఎంతో మందికి రక్తము అవసరమున్న సమయంలో తనవంతు సామాజికి బాధ్యత నిర్వహించి, ఎంతో మందితో రక్తదానం కార్యాక్రమాలను నిర్వహించి, రక్తదానం చేయించారు, శ్రీకాంత్ సేవలను గుర్తించి శనివారం ఆరం ఫర్ లో తలసేమియా సిక్కిల్ సెల్ లో నిర్వహించిన సన్మానకార్యక్రమంలో ఏసిపి సంజేయ్ కుమార్ శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించి మొమోంటోను బహుకరించారు, ఎసీపి సంజేయ్ మాట్లాడుతూ శ్రీకాంత్ లాంటి యువత సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని, రక్తదానం చేయడానికి శ్రీకాంత్ లాగ ముందుకు రావాలని ఈ సందర్భంగా శ్రీకాంత్ ను అభినందించారు, ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఏసిపి సంజేయ్ కుమార్ చేతులమీదుగా సన్మానం పొందటం నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు, తలసేమియా సిక్కిల్ సెల్ సంస్థకు మరియు శ్రీకాంత్ నిర్వహించిన సేవా కార్యక్రమాలకు సహకరించిన ప్రతి అన్నలకు, తమ్ములకు, ప్రతి ఒక్కరికి పేరు, పేరున కృతజ్ఞతలు తెలియజేసారు, ఈ లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వార ఎంతో మంది నిండు ప్రాణాలను నిలబడుతాయని అన్నారు, యువత రక్తదాన కార్యక్రమాల్లో ముందుండాలని కోరారు, అందరు యువకులు బాధ్యతతో ముందుకు వస్తే ఇలాంటి రక్తదాన సేవా కార్యక్రమాలు ఇంకా నా జీవితాంతం కోనసాగిస్తానని తెలిపారు, రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు.

సేవ్ ది చిల్డన్ ఇండియా కార్యక్రమం

-విద్యార్థులు పరిశుభ్రతకు శ్రీకారం
-ఆరోగ్యవంతమైన దేశం కోసం
పరిశుభ్రత పాటింపు కీలకం

తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవ్‌ది చిల్డన్ ఇండియా కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఒ,హెచ్ఎం,ఉపాధ్యాయులు,విద్యార్థుల దృశ్యం

శామీర్‌పేట, అక్టోబరు 15, ప్రభాతవార్త

సేవ్ ది చిల్డన్ ఇండియా కార్యక్రమం సందర్భంగ తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పరిశుభ్రత, చేతులు శుభ్రం చేసుకునే కార్యక్రమంను నిర్వహించారు. శనివారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని తూంకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వచ్ఛభారత్ అభియాన్,స్వస్థ్ భారత్ కార్యక్రమం సేవ్ ది చిలడ్రన్ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. చేతులు కడుక్కునే విధంగ అతిపెద్ద సింగిల్ డే క్యాంపియన్ బాల రక్షా భారత్ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. దేశం అంతా ఒకే రోజు లక్షమంది పిల్లలను దీనిలో నిమగ్నం చేసింది. వాష్‌ధాన్ తెలంగాణ,గ్లోబల్ హ్యాండ్ వాషింగ్‌డేలో పరిశుభ్రత,బిహేవియర్ చేంజ్‌కోయలిషన్ మద్దతు ఇస్తుంది. పిల్లలు ఆరోగ్యకరమైన భవిషత్ గురించి వాగ్దానం చేయటంలో భాగంగ పది దశల హ్యాండ్‌వాష్ కార్యకలాపాలను నెల రోజుల పాటు చేస్తుందన్నారు. దేశం కోవిడ్ 19తో పోరాడుతున్నందున పిఎం మోదీ స్వచ్ఛత క్లీన్ ఇండియా ఉద్యమంలో దోహదపడుతుందని దీనిలో పిల్లలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారన్నారు. పిల్లలు తరుచుగా చేతులు కడుక్కోవాలని, పరిశుభ్రతకు, ప్రవర్తనల మార్పు తీసుకరావటం జరుగుతుందన్నారు. ఆరోగ్యవంతమైన దేశం కోసం పరిశుభ్రత పాటింపు కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ, హెచ్ఎం వసంతకుమారి, సేవ్ చిలడ్రన్స్ కోఆర్డినేటర్ రవికుమార్, తారామతి అభినందనలు తెలియజేశారు. దీనిలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించటం జరిగిందని ఎంఇఒ వసంతకుమారి వివరించారు.

భారత్ జోడో యాత్రను విజయవంతం చేద్దాం

- టీపీసీసీ సెక్రెటరీ ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్

- 29న రాహుల్‌గాంధీ పాదయాత్ర షాద్‌నగర్ రాక

షాద్‌నగర్, అక్టోంబర్ 15, (ప్రభాతవార్త) : దేశవ్యాప్తంగా అన్ని వర్గాల సమస్యలు తెలుసుకొని వారికి అండగా నిలిచేందుకే కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేద్దామని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు తరలి రావాలని టీపీసీసీ సెక్రెటరీ ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ఈ మేరకు ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... దేశంలో సామాన్య ప్రజల పరిస్థితి రోజు రోజుకు అంధకారమైపోతుందని, నరేంద్రమోడీ పాలనలో నిత్యవసర సరుకులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చిన్నారులు తాగే పాలపై సహితం జీఎస్టీ వేసి ప్రజలను మరింత పేద ప్రజలుగా మారుస్తున్న ఘనత ప్రధాని నరేంద్రమోడీకే దక్కుతుందని ఆయన మండిపడ్డారు. ప్రజల సమస్యలు చూడలేకనే కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేపట్టి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నారని అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రకు ప్రజల్లో విశేషమైన స్పందన వస్తుందని, ఈ స్పందన చూసి అధికార బీజేపీ పార్టీకి చేమటలు పడుతున్నాయని అన్నారు. అధికార బీజేపీ పార్టీ చేస్తున్న అప్రజాస్వామ్య పరిపాలనను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోకి రాబోతున్న జోడో యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కానున్నాట్లు ఆయన పేర్కొన్నారు. ఈనెల 29న షాద్‌నగర్ నియోజకవర్గంలోకి రాహుల్ గాంధీ యాత్ర ప్రవేశిస్తుందని, నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కీసర,అక్టోబర్15,ప్రభాతవార్త:

నిరుపేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపాలిటీ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ అన్నారు.దమ్మాయి గూడ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద శనివారం ట్రినిటీ హస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని వివిద కాలనీల ప్రజలకు షుగర్,బీపీ,కొలెస్ట్రాల్,కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ట్రినిటీ హస్పిటల్ వారు చేస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు.ఇలాంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి నిరుపేదలకు సేవలందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి,18 వార్డు కౌన్సిలర్ రామారం శ్రీహరిగౌడ్,హస్పిటల్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రణీత శ్రీకాంత్‌గౌడ్,కౌన్సిలర్ రామారం శ్రీహరిగౌడ్